క్లుప్తంగా

అమ్మ పేరుతో మొక్కలు నాటాలి



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరు అమ్మ పేరుతో ఒక్కో మొక్కను నాటాలని జిల్లా ఓబీసీ యువమోర్చా అధ్యక్షుడు తోట బాల్‌రాజు సూచించారు. శనివారం మండలంలోని లింగంపల్లి గ్రామంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి టి.రమేశ్‌రావు, రవీందర్, నరసింహాచారి, సురేశ్, సతీశ్ రావు, ఎడ్ల రాకేశ్, నగేశ్ తదితరులు ఉన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠినచర్యలు



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : ర్యాగింగ్‌పై విద్యార్థినులు కనీస అవగాహన కలిగి ఉండాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి దీక్ష సూచించారు. శనివారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఐఎస్ఆర్‌డీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆకతాయిలు బాలికలను వేధిస్తే షీటీంకు ఫిర్యాదు చేయాలన్నారు. ర్యాగింగ్ చేస్తే 18001805522 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అజ్మల్‌ఖాన్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మోహన్‌రావు, ఐఎస్ఆర్‌డీ జిల్లా కో–ఆర్డినేటర్ రాజేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి



లింగంపేట(ఎల్లారెడ్డి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని బీజేపీ జిల్లా నాయకుడు బాపిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన లింగంపేట మండల కేంద్రంలో డాక్టర్ శ్యామా ప్రకాష్ ముఖర్జీ జయంతి సందర్భంగా వారం రోజుల పాటు కొనసాగుతున్న కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్నెళ్లుగా పాలన చేస్తున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. మండల కేంద్రంలోని 172 బూత్‌లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాసుల శ్రీనివాస్, కోకన్వీనర్ దత్తురాం, ప్రధాన కార్యదర్శి రాంచందర్ తదితరులున్నారు.

రాజులకుంట పరిశీలన



ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి పట్టణ శివారులోని రాజుల కుంటను ఆర్డీవో మన్నె ప్రభాకర్ శనివారం పరిశీలించారు. రాజుల కుంట స్థలాన్ని కొంత మంది రైతులు కబ్జా చేశారన్న ఫిర్యాదు మేరకు ఆయన కుంటను పరిశీలించారు. కుంటకు సంబంధించిన స్థలాన్ని సర్వే చేయాలని రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులకు సూచించారు. సర్వే చేస్తున్న సమయంలో ఎవరైన ఇబ్బందులకు గురి చేస్తే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ డీఈఈ వెంకటేశ్వర్లు, ఏఈ శ్రీకాంత్, గిర్దావార్ శ్రీనివాస్, సర్వేయర్ అభిలాష్ ఉన్నారు.

పోక్సో నేరం రుజువైతే 20 ఏళ్ల జైలుశిక్ష



లింగంపేట(ఎల్లారెడ్డి) : ఫోక్సో చట్టం కింద నేరం రుజువైతే 20 ఏళ్ల జైలు శిక్ష పడుతుందని ఎల్లారెడ్డి జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ హారిక వెల్లడించారు. ఆమె శనివారం లింగంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన లీగల్ లిటరసీ క్యాంప్‌కు హాజరై మాట్లాడారు. న్యాయవ్యవస్థపై, ఫోక్సో చట్టం, మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు, ఇటీవల ఏర్పాటు చేసిన కొత్త చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్, లింగంపేట ఎస్సై చైతన్యకుమార్‌రెడ్డి, ఏఎస్సై రంగారవు, బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ నవీద్, సతీష్‌కుమార్, సాయిబాబా, కళాశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలతోనే మానవాళికి మనుగడ



లింగంపేటలో మొక్కలు నాటుతున్న ఎంపీడీవో నరేశ్



మంగ్లూర్ అటవీ ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

నిజాంసాగర్(జుక్కల్) : పచ్చని చెట్లు ప్రగతికి మొట్లు అన్నట్లుగా, మొక్కల పెంపకంతో మానవాళి మనుగడ సాధ్యమని జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు అన్నారు. శనివారం నిజాంసాగర్ మండలం మంగ్లూర్ అటవీ ప్రాంతంలో అటవీశాఖ ఆధ్వర్యంలో 76వ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మొక్కలు నాటారు. బాన్సువాడ సబ్ డీఎఫ్‌వో సాగర్, బాన్సువాడ, జుక్కల్ ఫారెస్ట్ డివిజన్ల రెంజ్ అధికారులు సంజయ్‌గౌడ్, సంతోషి కాంగ్రెస్ నాయకులు జయప్రదీప్ తదితరులున్నారు.

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని డీఆర్‌డీవో చందర్‌నాయక్ సూచించారు. వాన మహోత్సవం సందర్భంగా మండలంలోని తిమ్మోజివాడి గ్రామంలో మొక్కలు నాటారు. లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్‌కుమార్, ఎంపీవో సురేందర్ రెడ్డి, ఏపీవో మధు, ఫీల్డ్‌అసిస్టెంట్ నర్సింలు, టీఏ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండల కేంద్రం శివారులో శనివారం ఎంపీడీవో నరేష్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా 41 జీపీల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో పొలం గట్లపై, పాఠశాలలు, ఇంటి పరిసరాల్లో తప్పనిసరిగా మొక్కలు నాటాలన్నారు.

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ప్రతిఒక్కరూ వారి ఇంటి ఆవరణలో మొక్కలను నాటాలని ఎంపీవో ప్రకాష్ అన్నారు. శనివారం మండలంలోని రుద్రారం గ్రామంలో ప్రజలకు ఇంటింటికీ ఆరు మొక్కల చొప్పున పంపిణీ చేశారు. ప్రజలు వారి ఇంటి ఆవరణలో మొక్కలను నాటి వాటిని పెంచాలని అన్నారు. జీపీ కార్యదర్శి సిద్దు ఉన్నారు.

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని బెజుగం చెరువుతాండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఏర్రకుంటతండాలో శనివారం ఇంటింటికి హరిత హారం మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అనిత, ఫీల్డ్‌అసిస్టెంట్ పర్వీన్ తాండవాసులకు ఒక్కొక్కరికి ఆరు ఒక్కల చొప్పున పంపిణీ చేశారు.

గాంధారి(ఎల్లారెడ్డి) : వనమహోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండలంలోని కాయితీ తండాలో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో రాజేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రాజ్‌కిరణ్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి, సిబ్బంది, గ్రామస్తులున్నారు.

గాంధారి(ఎల్లారెడ్డి) : ప్రపంచ వన మహోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో బీజేపీ పార్టీ మండలాధ్యక్షుడు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో శనివారం మొక్కలు నాటినట్లు తెలిపారు.



గాంధారిలోని కాయితీ తండాలో..



గాంధారి మండల కేంద్రంలో..



తిమ్మోజీవాడిలో..



రుద్రారంలో..



ఎర్రకుంటతండాలో..

పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్లు వేయించాలి



దోమకొండలో కుక్కలకు టీకాలు వేస్తున్న పశుసంవర్ధక శాఖ ఏడీ శ్రీనివాస్

దోమకొండ : మండల కేంద్రంలోని పశువైద్యశాలలో శనివారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా పశువైద్యశాఖ ఆధ్వర్యంలో టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ ఏడీ శ్రీనివాస్, మండల పశువైద్యాధికారి శివ, సిబ్బందితో పాటు పశుపోషకులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి : పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్లు వేయించాలని వెటర్నరీ ఏడీ ఈశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం జునోసిస్ డే సందర్భంగా పశువుల ఆస్పత్రిలో 28 కుక్కలకు వ్యాక్సిన్లు వేశారు. కౌన్సిలర్ బాలమణి, సిబ్బంది తదితరులున్నారు.

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని అడ్లూర్‌ఎల్లారెడ్డిలో శనివారం పశువైద్య శాఖ ఆధ్వర్యంలో కుక్కలకు యాంటి రేబిస్ టీకాలు వేశారు. పశుగణ సహాయకుడు జుగల్ కిషోర్ మాట్లాడుతూ 15 కుక్కలకు టీకాలు వేసినట్లు పేర్కొన్నారు.

బీబీపేట : పెంపుడు కుక్కల పెంపకందారులు వ్యాక్సిన్‌ను వేయించుకోవాలని పశువైద్యురాలు హేమశ్రీ అన్నారు. శనివారం జునోసిస్ డే సందర్భంగా మండలంలో 23 కుక్కలకు వ్యా క్సిన్ వేశారు.

బిచ్కుంద(జుక్కల్) : ప్రజలు పెంచుకునే పశువులు, కుక్కలు ఇతర జంతువులు, కోళ్లు, పక్షుల నుంచి సంక్రమించే జూనోసిస్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్త పాటించాలని పశు సంవర్ధక శాఖ ఏడీ భాస్కరన్ అన్నారు. సిబ్బంది సాయిలు పాల్గొన్నారు.

బాన్సువాడ రూరల్: పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా యాంటి రేబిస్ టీకాలు వేయించాలని బాన్సువాడ మండల పశువైద్యులు జైపాల్‌సింగ్ అన్నారు. శనివారం వరల్డ్ జోనోసిస్ డే సందర్భంగా పశు వైద్య శాలలో పెంపుడు కుక్కలకు టీకాలు వేశారు.

గాంధారి(ఎల్లారెడ్డి) : జూనోసిస్ డే సందర్భంగా స్థానిక పశువుల ఆసుపత్రిలో శనివారం పెంపుడు కుక్కలకు యాంటీరాబీస్ టీకాలు వేసినట్లు డాక్టర్ రవి తెలిపారు. 35 కుక్కలకు టీకాలు వేశామన్నారు.

పరిశుభ్రత పాటించని స్వీట్ల దుకాణాలు



మద్నూర్‌లో స్వీట్ బాక్స్‌లో ఈగ

మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలోని స్వీట్స్ దుకాణదారులు పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు గాలికొదిలేయడంతో స్వీట్లలో ఈగలు, దోమలు ప్రత్యక్షమవుతున్నాయని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో పలు స్వీట్ల దుకాణాలు ఉన్నాయి. ఇటీవల ఓ స్వీట్ దుకాణంలో తీసుకున్న ఖలాఖాన్ స్వీట్‌లో ఈగ రావడంతో వినియోగదారులు ఖంగుతిన్నారు. అంతే కాకుండా స్వీట్ దుకాణాల్లో దుర్వాసన వస్తున్న ఖారా, మిక్చర్ విక్రయిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. స్వీట్ల నాణ్యతపై తనిఖీలు చేసే వారు లేకపోవడంతో ఇలా జరుగుతుందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. వర్షాకాలంలో ఫుడ్‌సేఫ్టీ టిఫిన్‌సెంటర్లు దాబాలు, స్వీట్ల షాపులను తనిఖీ చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని మండల వాసులు కోరుతున్నారు.

ఎమ్మెల్యేకు సీఎం శుభాకాంక్షలు

నిజాంసాగర్(జుక్కల్): జుక్కల్ శాసన సభ్యులు తోట లక్ష్మీకాంతారావుకు శనివారం రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో నిమగ్నమై ప్రజల అభివృద్ధికి పాటుపడాలని ఆయన ఎమ్మెల్యేతో పేర్కొన్నారు.

పాఠశాలలో పనుల పరిశీలన



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : మండలంలోని మత్తమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పనులను ఎంపీవో ప్రకాష్ శనివారం పరిశీలించారు. అమ్మఆదర్శ పాఠశాల నిధులతో పాఠశాలలో జరుగుతున్న మరమ్మతు పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులున్నారు.

డ్రమ్ సీడర్ పద్ధతిపై అవగాహన



భిక్కనూరు : మండలంలోని లక్ష్మీదేవునిపల్లి గ్రామంలో డ్రమ్ సీడర్ పద్ధతి ద్వారా వరి విత్తనాలను నాటు వేసే కార్యక్రమంపై ఏడీఏ అపర్ణ ఆధ్వర్యంలో రైతులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పద్ధతి ద్వారా నాటు వేయడం వల్ల ఎకరాకు రూ.6వేల ఖర్చు తగ్గడంతో పాటు దిగుబడులు సాధించవచ్చన్నారు. గ్రామానికి చెందిన ఏనుగు రాజిరెడ్డి నాలుగేళ్లుగా ఈ పద్ధతి ద్వారా నాటుతూ ఎకరాలకు 32 క్వింటాళ్ల దిగుబడి సాధించామన్నారు. ఏవో రాధ అలాగే ఏఈవోలు వినోద్, రజిత, ఆనంద్ రవి, అఖిల తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని దీక్షలు



దోమకొండ : తమ సమస్యలు పరిష్కంచాలని కోరుతూ శనివారం దోమకొండ మండల కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు రిలేదీక్షలను చేపట్టారు. ప్రభుత్వం హామీ ప్రకారం అంగన్‌వాడీ టీచర్‌లకు రూ.2లక్షలు, ఆయాలకు రూ.1లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్స్‌గా అందించాలన్నారు. అంగన్‌వాడీలు రఘురాంబాయి, రేవతి, సరోజన, విమలమ్మ, చంద్రకళ తదితరులున్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుక





నిజాంసాగర్‌లో ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావును సన్మానిస్తున్న నాయకులు, మద్నూర్‌లో..

నిజాంసాగర్(జుక్కల్): జుక్కల్ నియోజకవర్గంలోని నిజాంసాగర్, పిట్లం, మద్నూర్, బిచ్కుంద, జుక్కల్ మండలాల్లో శనివారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పుట్టిన రోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరిపారు. ఆయా మండల కేంద్రాల్లో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు చేతుల మీదుగా కేక్ కట్ చేయించి స్వీట్లు పంచారు. బిచ్కుందలో ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడంతో యువకులు, నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జయప్రదీప్, మల్లికార్జున్, గొట్టం నర్సింలు, సంగమేశ్వర్, వినోద్ ఉన్నారు.

బీబీపేటలో వనమహోత్సవం



బీబీపేట : ప్రభుత్వం ఆధ్వర్యంలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని ఎంపీడీవో పూర్ణచంద్రోదయ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో 30వేల మొక్కలను ఇంటింటికీ పంపిణీ చేయాలని, 44వేల మొక్కలు ఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో నాటాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో కృష్ణ, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సంగంలో ఉచిత హెల్త్ క్యాంప్



సంగంలో పరీక్షలు చేస్తున్న వైద్యుడు

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని సంగం గ్రామంలో శనివారం గ్రూప్ ఆఫ్ హెల్పింగ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. గ్రూప్ వ్యవస్థాపకులు నరేష్ రాథోడ్ మాట్లాడుతూ మెడికవర్ హాస్పిటల్ నిజమాబాద్ సహకారంతో ఈ శిబిరం నిర్వహించామన్నారు. 370మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారన్నారు. మాజీ ఎంపీపీ పాల్త్య విఠల్ ప్రారంభించారు. జీపీ కార్యదర్శి అనిల్, గ్రూప్ అధ్యక్షుడు సురేష్, సునీల్ రాథోడ్, అశోక్, భాస్కర్, సిరిచంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో వరదనీటికి అడ్డుకట్ట

మాచారెడ్డి : మండలంలోని చుక్కాపూర్ శ్రీ లక్ష్మీ నృసింహాస్వామి ఆలయంలోనికి వరద రాకుండా శనివారం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి పైపులైన్ పనులను ప్రారంభించారు. కొన్నేళ్లుగా ఓ మోస్తరు వర్షం పడినా ఎర్ర చెరువు నుంచి వచ్చే వరద నీరు నేరుగా గర్భ గుడిలోకి వచ్చి చేరుతున్నాయన్నారు. ప్రస్తుత వేయిస్తున్న పైపులైన్‌తో ఆ బెడద తప్పుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈవో శ్రీధర్ రావు, సిబ్బంది, అర్చకులు ఉన్నారు.

పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ

బాన్సువాడ : బాన్సువాడ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న అంగన్‌వాడీ టీచర్లకు శనివారం పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ ఇచ్చారు. నూతన విద్యావిధానంలో భాగంగా చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించాలని, అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతం చేయాలని తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సౌభాగ్య, రాజేశ్వరిని అంగన్‌వాడీ టీచర్లు ఘనంగా సన్మానించారు.



టీఎన్జీవోస్ సభ్యత్వ నమోదు

కామారెడ్డి అర్బన్ : టీఎన్జీవోస్ 2024–25 సభ్యత్వ న మోదులో భాగంగా శనివారం జిలాల ఉద్యానవన, పట్టు పరిశ్రమ, ఉపాధికల్పన, భూగర్భ జల, గనులు, భూగర్భశాఖలకు చెందిన ఉద్యోగులకు సభ్యత్వం అందజేసినట్లు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్‌రెడ్డి, సాయిలు తెలిపారు.

ఘనంగా వారాహి నవరాత్రి ఉత్సవాలు



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డిలో వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను శనివారం జ్యోతిష్య పండితులు క్రాంతిపటేల్ ఘనంగా నిర్వహించారు. ఆషాఢమాసంలోని పాడ్యమి నుంచి నవమి వరకు వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు.

వేంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వరా స్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పాటలు పాడుకుంటూ వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని తాంబూల పాత్రలో ఉంచి ఆలయం ఆవరణలో శావ తీశారు. భక్తులు సిద్దిరాంరెడ్డి, గంగారం, సూర్యం, అంజల్‌రెడ్డి, కిషన్, రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

11న కామారెడ్డిలో జగన్నాథ రథయాత్ర

కామారెడ్డి అర్బన్ : అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో ఈనెల 11న గురువారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం వరకు జగన్నాథ రథయాత్ర నిర్వహించనున్నట్లు ఇస్కాన్ ప్రతినిధి వెంకటదాస్ ప్రభు తెలిపారు. జగన్నాథ రథయాత్ర విద్యానగర్ చౌరస్తా నుంచి జన్మభూమి రోడ్డు గుండా జీవదాన్, నిజాంసాగర్ చౌరస్తా, కొత్త బస్టాండ్, మున్సిపల్ మీదుగా సిరిసిల్లరోడ్డులోని శ్రీకన్యకా పరమేశ్వరి కల్యాణ మండపానికి సాయంత్రం 6గంటలకు చేరుకుంటుందని ఇస్కాన్ ప్రతినిధి వెంకటదాస్ ప్రభు పేర్కొన్నారు. శ్రీకన్యకా పరమేశ్వరి కల్యాణ మండపంలో రాత్రి 10గంటల వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భజనలు, దర్శనం, ప్రసాద వితరణ ఉంటుందన్నారు.

ఆధ్యాత్మికం

హనుమాన్ ఆలయంలో అన్నదానం



పిట్లం(జుక్కల్) : మండల కేంద్రంలోని గడి హనుమాన్ ఆలయంలో శనివారం భక్తులకు అన్నదానం నిర్వహించారు. సహకార సంఘం వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మద్యహానం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది బసంత్, భుమయ్య, అశోక్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు హనుమాన్ ఆలయం వద్ద కల్యాణోత్సవం

కామారెడ్డి అర్బన్ : పట్టణంలోని సరంపల్లి శివారులోని భూకన్‌పల్లి శ్రీవ్యాధిహారక అంజనేయస్వామి ఆలయంలో ఈనెల 7న ఆదివారం ఉదయం 9గంటల నుంచి వేద పండితులు జి ఆంజనేయశర్మ ఆధ్వర్యంలో పార్వతీ పరమేశ్వర కల్యాణోత్సవం అనంతరం అన్నదానం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

వర్షాలు కురవాలని శివుడికి అభిషేకం



పెద్దకొడప్‌గల్(జుక్కల్): ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ పాప హరేశ్వర ఆలయంలో వర్షాలు కురవాలని శివునికి, ఊర దేవుళ్లకు జలాభిషేకం చేశారు. శనివారం మండల కేంద్రంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పాప హరేశ్వర ఆలయంలో గ్రామస్తులు శివలింగానికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు శ్రీపదరావు పంతులు గ్రామస్తులు ఉన్నారు.

సంక్షిప్తం

రక్తదాన శిబిరం

పిట్లం(జుక్కల్): మండలంలోని చిల్లర్గి గ్రామంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావ్ జన్మదిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న పిట్లంకు చెందిన రెడ్ క్రాస్ రాష్ట్ర ఎంసి మెంబర్ సంజీవ్ రెడ్డి 64వ సారి రక్తదానం చేశారు.

వీధులన్నీ పరిశుభ్రంగా ఉండాలి

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని మిర్జాపూర్ ప్రత్యేక అధికారి ఎంపీవో రాము పర్యటించారు. ఈసందర్భంగా గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని, అంగన్వాడీ కేంద్రాన్ని, మధ్యాహ్న భోజనం, సానిటేషన్ పనులు పరిశీలించారు. గ్రామంలో వీధులన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. జీపీ కార్యదర్శి రవికుమార్ ఉన్నారు.

సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభం

పిట్లం(జుక్కల్) : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావ్ రూ. 12 కోట్ల నిధులతో సెంట్రల్ లైటింగ్ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చిన్న సంఘాలు అభివృద్ధి చెందాలి

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : గ్రామాల్లో చిన్న సంఘాలు అన్ని రకాల అభివృద్ధి చెందాలని సీసీ నర్సింలు అన్నారు. మండలంలోని ఎర్రాపహాడ్‌లో శనివారం సిరివెన్నెల గ్రామ సమాఖ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పొదుపు సంఘాలకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. ప్రతినెల 10తేదీలోపు శ్రీనిధి, బ్యాంకు లింకేజీ రుణాలు చెల్లించే లా తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో వీవోఏ రాజేశ్వరి, పాలక వర్గం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో శనివారం బీజేపీ ఆధ్వర్యంలో డా శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా మండలవ్యాప్తంగా ప్రతి బూత్‌లో 10 మొక్కలు నాటాలని మండల అధ్యక్షులు సున్నం సాయిలు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ నాయకులు వడ్ల సతీష్, మండల ప్రధాన కార్యదర్శి మేకల రాములు తదితరులున్నారు.

డెంగీ బాధితుడికి ప్లాస్మా దానం

కామారెడ్డి అర్బన్ : దోమకొండకు చెందిన ఎల్ హరీష్ డెంగీతో తెల్లరక్త కణాల సంఖ్య తగ్గి ఆందోళనకర పరిస్థితి ఉండడంతో అదే గ్రామానికి చెందిన సిద్దంబర్ శనివారం ఏ పాజిటివ్ తెల్లరక్త కణాలు (ప్లాస్మా) దానం చేసినట్టు ఇండియన్ రెడ్‌క్రాస్ సోసైటీ జిల్లా సమన్వయకర్త బాలు తెలిపారు.

బాబూ జగ్జీవన్ రాంనకు నివాళి

కామారెడ్డి అర్బన్ : భారత మాజీ ఉప ప్రధానమంత్రి దివంగత బాబు జగ్జీవన్‌రాం వర్ధంతి సందర్భంగా మాదిగ రాజకీయ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) ఆధ్వర్యంలో శనివారం స్థానిక దళితవాడ పోచమ్మ ఆలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చిట్యాల సాయన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్ బాగయ్య, నాయకులు కే భూదయ్య, పి దయానంద్, కే అశోక్, కే గంగయ్య, ఎల్లయ్య తదితరులున్నారు.